జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, మార్చి 24 2024 పేజీలు : 7

# వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాలకు సాగు నీరందించాలి



**ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ సీఎం రేవంత్ రెడ్డికి వినతి**

2లో..

వేములవాడ, మార్చి 23, (ప్రజాజ్యోతి): వేములవాడ, ధర్మపురి నియోజక వర్గాలకు సాగు నీరందించాలని ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ లు సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కు ఫోన్ చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ ను ఆది శ్రీనివాస్,అడ్లూరి లక్ష్మణ్ లు కలిసి స్థానిక పరిస్థితులను వివరించారు. రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు వెంటనే సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల

మిగతా 2లో..



# సమగ్రంగా పంట నష్టం వివరాలు సేకరించండి

**రైతులు ఇబ్బందులు పడకుండా చూడండి..**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**పారువెల్ల, ఖాసింపేటలో దెబ్బతిన్న పంటల పరిశీలన**

కరీంనగర్, మార్చి 23, (ప్రజాజ్యోతి): ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటల వివరాలను రైతుల వారీగా సమగ్రంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం గన్నేరువరం మండలం పారువెల్ల, ఖాసింపేట గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పొద్దు తిరుగుడు, మక్కజొన్న పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న పొద్దు తిరుగుడు గింజలు, మక్క కంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బాధిత రైతులు యాళ్ళ చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జ హరీష్ తో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. పంట నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేశారు.. పెట్టుబడికి ఎంత ఖర్చు చేశారు.. ఎంత పంట నష్టం జరిగింది.. పెట్టుబడి ఎంత

మిగతా 2లో..

# సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులు

**వృద్ధాశ్రమానికి భూమి, బాలికల వసతి గృహానికి నిధులు కేటాయించాలని వినతి**



కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో, మార్చ్ 23( ప్రజా జ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో అర్ బి వి అర్ అర్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గత కొన్నేళ్ళ తమ పోరాటాన్ని గుర్తించి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద రెడ్డి కుటుంబాల ఆర్థిక అభ్యున్నతికి ఈ కార్పొరేషన్ దోహద పడుతుందని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రెడ్డి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన అనాథ వృద్ధుల ఆశ్రమం నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని కోరారు.అలాగే రెడ్డి విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో నడుస్తున్న బిఇడీ కాలేజీ బాలికల వసతి గృహం అసంపూర్తిగా ఉందని, దాని నిర్మాణం పూర్తి చేయడానికి 2 కోట్ల రూపాయల నిధులు కేటయించాలని విన్నవించారు.దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించారని సంఘం నేతలు తెలియజేశారు. ముఖ్యమంత్రిని

మిగతా 2లో..



# హనుమాన్ ఆలయంలో భగవద్గీతపై ప్రవచనాలు

సిరిసిల్ల, మార్చి 23, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని స్థానిక బి వై నగర్ హనుమాన్ దేవాలయంలో గత నాలుగు రోజులుగా చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదేవపూర్ నుండి విచ్చేసిన యజ్ఞానంద స్వామి భగవద్గీత, భజగోవిందంలపై ప్రవచనాలు ప్రభోదించారు. ఈ సందర్భంగా యజ్ఞానంద స్వామి మాట్లాడుతూ ప్రతి రోజు భగవద్గీత పటిస్తే సతప్రవర్తన, జ్ఞాన బుద్ధి, క్రమశిక్షణ, ధైర్యం, సమయ స్ఫూర్తి మొదలైనవి అలవాడతాయని ప్రభోదించారు. ప్రతి ఒక్కరు వారి

మిగతా 2లో..



# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

వేములవాడ, మార్చి 23, (ప్రజాజ్యోతి): శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు ధైర్యంగా ,స్వేచ్ఛగా వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లాలో కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ పట్టణంలో తిప్పపూర్ బస్టాండ్ నుండి గుడి నుండి బద్దీ పోచమ్మ,పోలీస్ స్టేషన్ మీదుగా

మిగతా 2లో..



## సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులు

మొదటిపేజీ తరువాయి..
కలసిన వారిలో సంఘం జిల్లా కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గన్ను మహేందర్ రెడ్డి, రేకులపెల్లి రవీందర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, పెండ్యాల రామ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారం జగన్నాథ రెడ్డి , ద్యావ భాస్కర్ రెడ్డి, దాసరి రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, న్యాలకొండ ప్రసన్న రెడ్డి, రావుల కిరణ్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, పెద్ది లక్ష్మి మల్లారెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో భగవద్గీతపై ప్రవచనాలు



మొదటిపేజీ తరువాయి..
జీవితానికి ఆపదించుకోవాలన్నారు. జీవితాలు బాగు పడి, మంచి భవిష్యత్ ఏర్పడుతుందని అన్నారు. ఈ జ్ఞాన యజ్ఞం మరొక మాత్రమే ఉంటుందని, ఎక్కువ మంది వినియోగించుకోవాలని ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ ప్రతినిధులు సజ్జనం శ్రీనివాస్, మోతిలాల్, నల్ల సత్యనారాయణ, గజ్జెల్లి రాంచంద్రం, మెరుగు మల్లేశం, కమలాకర్, కోటేశ్వరి, సృజన, రాజమణి, ప్రమీల, లత, అరుణ, జయ, రాజేశం తదితరులు ప్రతి రోజు 150 మంది భక్తులు పాల్గొన్నారు.

## వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాలకు సాగు నీరందించాలి



మొదటిపేజీ తరువాయి..
కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లిన రైతన్నలకు ప్రభుత్వం తరపున చేయూతనందించాలని సూచించారు. వెంటనే స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాలు వేములవాడ, ధర్మపురి రెండు నియోజకవర్గాలకు తక్షణమే అందేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్(సీ.ఈ)ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సమస్య ఉందని తెలపగానే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నియోజకవర్గ రైతుల పక్షాన వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# సమగ్రంగా పంట నష్టం వివరాలు సేకరించండి

మొదటిపేజీ తరువాయి..
వచ్చేది.. అన్ని వివరాలను కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. మక్కజొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ, ఆయిల్ ఫామ్ పంటలతోపాటు కూరగాయలను పండిస్తున్నామని రైతులు వివరించారు. ఒకే రకమైన పంట కాకుండా వివిధ రకాల పంటలను పండిస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దెబ్బతిన్న పంటల వివరాలను రైతు వారీగా త్వరగా సేకరించి నివేదిక అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఏ ఒక్క రైతు తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. దిగుబడి వచ్చే సమయంలో వర్షం కురియడం వల్ల పంటలు దెబ్బ తినడంతో నష్టం జరిగిందని చెప్పారు. రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని అధికారులు వారికి అండగా నిలవాలని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా తిరిగి పంట నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు.

**కానుక మొక్కల పెంపకం చేపట్టండి**

రాబోయే వర్షాకాలంలో కానుగ మొక్కల పెంపకం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఖాసింపేటలో మక్కజొన్న పంటను పరిశీలించిన అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. గ్రామాల్లో రహదారుల వెంట కానుగ చెట్లను పెంచాలని తద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. రహదారుల వెంట చాలా చక్కగా కానుక చెట్లు పెరిగాయని కలెక్టర్ చెప్పారు. నర్సరీల్లో కానుక మొక్కల పెంపకం పై దృష్టి సారించాలని తెలిపారు. మొక్కల సంరక్షణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ భిక్షపతి, ఎంపీడీవో శంకర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఎంపీఓ పివి నరసింహారెడ్డి, ఏఈఓ అనూష, మోహన్ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు

**290 పోలింగ్ కేంద్రాలు**
**2,39,108 మంది ఓటర్లు**
**మే 13 న పార్లమెంట్ ఎన్నికలు**
**మంథని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ హనుమ నాయక్**




మంథని, మార్చి 23 (ప్రజాజ్యోతి) : పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మంథని నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు ప్రారంభమైందని మంథని ఆర్డీఓ, పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వి.హనుమ నాయక్ తెలిపారు. మంథని నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నూతనంగా పారుపల్లి దగ్గరలోని శాత్రజు పల్లిలో, పాలకుర్తి ప్రాంతం లోని భీమ్లా నాయక్ తండాలో నూతన పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశాం. 37 మంది సెక్టర్ ఆఫీసర్లుగా నియమించాం. 30 మందితో ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు ఏర్పాటు చేశాం. కాటారం, మహాముత్తారం, మల్హర్ మండలాలలో ఒకటి, రామగిరి, కమాన్ పూర్, మంథని, ముత్తారాం మండలలో ఒకటి, కాళేశ్వరం, పలిమెల ప్రాంతాలలో ఒక్క టీమ్ పని చేస్తుంది. ఏగ్లాస్పూర్, కొయ్యూరు, కాళేశ్వరం వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసాం. 30 మంది సిబ్బంది నిరంతరం పని చేస్తారు. ఈవీఎం మానిటరింగ్, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అయా మండలాల తహసీల్దార్ లు , మోడల్ కోడ్ కండక్ట్ ఎంపీడీఓ లు పర్యవేక్షిస్తారు. వీడియో, అకౌంట్ టీమ్ లు పర్యటిస్తున్నాయి. సెంటినరీ కాలనీ జే.ఎన్.టి.యూ కళాశాలలో ఈవిఎమ్ లు భద్రపరుస్తాం. కౌంటింగ్ ఇక్కడే జరుగుతుంది. మే 13 న ఎన్నికలు జరుగుతాయి, జూన్ 4 న కౌంటింగ్ జరుగుతుంది. జూన్ 6 వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలు అవుతుంది. ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఎన్నికల నిబంధనల లో భాగంగా రూ. 50 వేలు మించి తీసుకోపోరాదు. అంతకు మించి డబ్బులు దొరికితే సీజ్ చేసి ఐ.టి శాఖ కు అప్పగిస్తాం. 85 సంవత్సరాలు వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్ద ఓటు వేయడానికి దరఖస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఏప్రిల్ –1 వ తేది లోగ దరఖాస్తు అందించాలని కోరారు. మంథని నియోజకవర్గంలో 10 మండలాలలో 1,17,271 మంది పురుషులు,1,21,820 మంది మహిళలు,17 మంది థర్డ్ జెండర్ ఓట్లు కలుపుకుని మొత్తం 2,39,108 ఓట్లు ఉన్నాయని ఆయన తెలిపారు.

# కేంద్ర బలగాలతో బొమ్మకల్‌లో కవాతు నిర్వహణ

ప్రజా జ్యోతి 23 మర్చి సైదాపూర్ లోక్ సభ2024 ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియామావళిని ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ సిఐ వెంకటే తో కలిసి బొమ్మకల్లు గ్రామంలో కేంద్ర బలగాలతో ఎన్నికల నిర్వహణకై ప్రజలను అవగాహన సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామంలో ప్రజలను ఉద్దేశించి ఎన్నికలు సహకరించాలని సమావేశంలో

**ఎన్నికల నియామళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**రూరల్ సిఐ వెంకటే తో ఎస్సై జన్ను ఆరోగ్యం**

మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియామ వళిని పాటించాలని తెలిపారు. ఎవరైనా 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే దానికి సంబంధించిన రసీదు చూపెట్టాలన్నారు. లేని యెడల అట్టి నగదును స్వాధీనం చేసుకుంటామన్నారు.రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే సందేశాలు పోస్ట్ చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించే వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మద్యం విక్రయిస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని ఎస్ఐ ఆరోగ్యం కోరారు.



# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మొదటిపేజీ తరువాయి...
చెక్కపెల్లి బస్టాండ్ ,కోరుట్ల బస్టాండ్ వరకు ఫ్లాగ్ మార్చ్ సాగింది.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, మరియు కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ గారు తెలిపారు.జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లాలో 06 చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అంతే కాక జిల్లా పరిధిలో. డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని 50,000 రూపాయల నగదు కంటే ఎక్కువ తీసుకవెళ్తే అట్టి నగదు సీజ్ చేసి జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందని ప్రజలు వాహనాల తనిఖీ సహకరించాలన్నారు. ఎస్పీగారి వెంట సిఐలు కరుణాకర్, శ్రీనివాస్, ఎస్ఐలు పృథ్వీదర్ గౌడ్, అంజయ్య, రాజు, జిల్లా పోలీస్ బలగాలు, కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి గణితం పరీక్షకు 7,716 మంది హాజరు : డిఈవో డి.మాధవి

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి –23: 10వ తరగతి గణితం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శనివారం నిర్వహించిన పదవ తరగతి గణితం పరీక్షలో 7,728 విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 పరీక్షా కేంద్రాలు, డి.ఈ.ఓ. 5 పరీక్షా కేంద్రాలు, అసిస్టెంట్ కమీషనర్ పరీక్షలు విభాగం 3 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.



## విద్యార్థులకు వ్యవసాయ రంగంపై అవగాహన కలిగి ఉండాలి

**పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్**

సుల్తానాబాద్ మార్చ్ 23( ప్రజా జ్యోతి) విద్యార్థులకు చదువుతో పాటు వ్యవసాయ రంగంపై కూడా అవగాహన అవసరమని వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ అన్నారు. స్థానిక వివేకానంద పాఠశాలలోని విద్యార్థులకు ప్రతి నెల ఒక వినూత్న కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు పంటల గురించి రైతు ఔన్నత్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రవీందర్ మాట్లాడుతూ పంటలు ఎలా పండుతున్నాయి. వాటిని రైతులు ఏ విధంగా పండిస్తున్నారు, ఆహారం ఎలా వస్తుంది, అనే దానిపై క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పిడమర్తి కి కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ టికెట్ కేటాయించాలి

**మాదిగ జే ఏ సి జిల్లా అధ్యక్షులు సంపత్**



గోదావరిఖని, మార్చి 23 (ప్రజా జ్యోతి) : ఉద్యమ నాయకులు డా.పిడమర్తి రవికి హైదరాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మాదిగ జే ఏ సి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ డిమాండ్ చేశారు.శనివారం గోదావరిఖని లో మాదిగ జేఏసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తెలంగాణలో మాదిగలను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఎస్సి లో మాదిగలు 80 లక్షలు ఉండగా మాలలు 15 లక్షలు మాత్రమే ఉన్ననప్పటికీ మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.టి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాదిగలకు న్యాయం జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తే కనీసం పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు తగిన స్థానం కలిపించకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం లో ముఖ్యపాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమనాయకుడు డా.పిడమర్తి రవి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని, మాదిగలకు జనాభా ప్రాతిపదికన రెండు పార్లమెంట్ టికెట్స్ కేటాయించి మాదిగల కు తగిన ప్రాధ్యాన్యత కల్పించి పెద్దపల్లి పార్లమెంట్ విషయంలో కాంగ్రెస్ పునరాలోచించి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహిస్తామని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తామని,లేని పక్షంలో కాంగ్రెస్ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని సంపత్ హెచ్చరించారు.మాదిగ జే ఏ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వసంపల్లి ఆనంద్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మామిడిపల్లి శ్రీనివాస్,సుందిళ్ళ సంతోష్,చిలుముల సంతోష్, నర్సింగ్, ధర్మయ్య, రాజయ్య, కుమార్, మహేందర్, రాంబాబు పాల్గొన్నారు.

# పార్టీ గేట్లు కాదు ప్రాజెక్టు గేట్లు తెరవాలి

**కాంగ్రెస్ నాయకులకు పుట్ట మధు హితవు**
**ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలే**

మంథని, మార్చి 23 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ గేట్లు కాదుప్రాజెక్టుల గేట్లు తెరిచి రైతులను ఆదుకోవాలనీ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధు హితవు పలికారు. పార్టీ మారెటోళ్లు రైతుల గురించి ఆలోచన చేయాలన్నారు.ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించకుండా పంటలు ఎండబెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, స్థానిక పాలకులకే దక్కుతుందని అన్నారు.

**ఎండిన పంట పొలాలను పరిశీలించిన పుట్ట మధు**

శనివారం మంథని మండలం సూరయ్యపల్లి శివారులో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నీళ్లు తరలించుకుపోతున్నారని, స్థానిక రైతులకు చుక్క నీళ్లు ఇవ్వడం లేదని అప్పటి ప్రభుత్వాన్ని బదానం చేసిన కాంగ్రెస్ నాయకులు, పాలకులు ఈనాడు వాళ్ల ప్రభుత్వంలో నీళ్ల వాటాను ఎందికస్తలేరని ఆయన ప్రశ్నించారు. వర్షాకాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని,



స్థానిక నాయకులు తమ నాయకుడు అధికారులతో మాట్లాడాడని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసుకున్నారని అన్నారు. తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు ఆగమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగికి నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లుగానే నీళ్లు రాక పంటలు ఎండిన రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు నీళ్ల కోసం రోడ్డు ఎక్కిన చరిత్ర లేదని, చివరి ఆయకట్టుకు నీళ్లు అందించి పంటలను కాపాడిన చరిత్ర మాదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెట్లు తెరిచామని, ఎవరైనా పార్టీలోకి చేరవచ్చని ప్రకటనలు చేస్తున్న పాలకులు రైతులకు భరోసా కల్పించేలా ప్రాజెక్టుల గేట్లు తెరువాలని ఆయన హితవు పలికారు. పార్టీ గెట్లు తెరిచే బదులు ప్రాజెక్టుల గేట్లు తెరిస్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముందుకు వస్తున్న నాయకులు రైతుల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం కోసం పదవుల కోసం ఆరాటపడవద్దని, రైతులకు సాగునీరు అందించడానికి కృషి చేయాలన్నారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం, నీళ్లు ఇచ్చి ఆదుకున్నాడని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎం ఇచ్చిందని, ఏం పని చేస్తుందని చెప్పుకోలేనిపరిస్థితి ఉందని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత పాలకులు, ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేయాలని, ఎండిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## బాధిత పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా**
**లక్ష 30 వేల ఎల్ ఒ సి**
**మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల**



మంథని, మార్చి 23 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మంత్రి మొండయ్య కు 1.30 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించి ఇప్పించారు. మంథని మండల పరిధిలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మంత్రి మొండయ్య ఎడమ చెయ్యి సర్జరీకి సంబంధించిన( 1.30 లక్షలు) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1 లక్ష 30 వేల రూపాయలు మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. తమకు ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కాకా కుటుంబాన్ని విమర్శించే స్థాయి గోమాస కు లేదు

**మరోసారి అనుచిత వ్యాఖ్యలు**
**చేస్తే తగిన బుద్ధి చెబుతాం**
**ఐ ఎన్ టి యు సి నాయకులు గుమ్మడి**

గోదావరిఖని, మార్చి 23 (ప్రజా జ్యోతి) : బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు కాకా ను గాని ఆయన కుటుంబ సభ్యుల ను గాని విమర్శించే స్థాయి లేదని ఐ ఎన్ టి యు సి నాయకులు గుమ్మడి మండిపడ్డారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోమాస అవకాశ వాద రాజకీయాలకు మారు పేరని,కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ రాదనే పార్టీ ఫిరాయించి బిజెపి లో చేరారన్నారు. గోమాస ను పీపుల్స్ వార్ చితక బాదారని,పోలీసులు తన సొంత గ్రామం నుంచి బహిష్కరించారని గుర్తు చేశారు.ఎన్నో ఏండ్ల నుంచి బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్న అనేకమంది సీనియర్ నాయకులను కాదని చరిత్రహీనుడైన గోమాసకు పార్లమెంటు టికెట్ ఇవ్వడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎంపీ టికెట్ కోసం తిరగని పార్టీ లేదని అన్నారు. కాకా కుటుంబ సభ్యులు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇప్పటివరకు పెద్దపల్లి నియోజకవర్గానికి ఏమి చేయని గోమాస ఇప్పుడు ఓట్ల కోసం కాక ఫ్యామిలీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాసకు చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటు ఎన్నికలలో గెలిచి చూపించాలని గుమ్మడి సవాల్ విసిరారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని ,మరోసారి కాక కుటుంబంపై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ,తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు గడ్డం సతీష్, పంజా శ్రీనివాస్, చంద్ర శేఖర్, శ్యాంసుందర చారి పాల్గొన్నారు.



## గీతా కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

**వచ్చే నెల 27న హైదరాబాద్ ప్యారేడ్ గ్రౌండ్లో జరిగే గౌడ మహా గర్జనను విజయవంతం చేయండి...**
**గీతా కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ న్యాయవాది చెర్లపల్లి ఆనంద్ గౌడ్**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 23 ( ప్రజా జ్యోతి) : గీత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని గీత కార్మికుల జీవితాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే విధంగా ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని, వచ్చే నెల 27న ప్యారేడు గ్రౌండ్లో జరిగే గౌడ మహాగర్జనను గీత కార్మికులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర గీత కార్మిక ఉపాధ్యక్షుడు సీనియర్ న్యాయవాది చర్లపల్లి ఆనంద్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం అమీర్ పేట్ టూరిజం ప్లాజ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్ అధ్యక్షతన జరిగిన గీతా కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం గౌడ కులస్తుల పట్ల శ్రద్ధ చూప లేదని అనేకంగా ఇబ్బందుల పాలు చేసిందన్నారు. అంతేకాకుండా గౌడ కులస్తులకు ఏలాంటి సౌకర్యాలు కూడా పెంచలేదని ఆయన పేర్కొన్నారు. గౌడ కులస్తులకు పూర్తి మొత్తంలో ఎక్స్గ్రేషియా చెల్లించాలని, గౌడ కులస్తుల భద్రత కొరకు సేఫ్టీ మోకు తాడును గౌడ కులస్తులకు ఇచ్చి ఆదుకోవాలన్నారు. గౌడ కులస్తుల కొరకు అహర్నిశలు శ్రమిస్తామని ఈ సందర్భంగా అన్నారు. సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రభుత్వం వెంటనే ప్రతిష్టాపించాలని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్ మాట్లాడారు గీత కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనను కలిసినట్లైతే గీతా కార్మికులకు పూర్తిగా న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గీత కార్మిక జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ గౌడ్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ లింగం గౌడ్ లతోపాటు వివిధ జిల్లాల గౌడ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ తో పాటు గీత కార్మికులు పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సంఘం నాయకుడి జన్మదిన వేడుకలు

కథలాపూర్, మార్చి 23(ప్రజాజ్యోతి): మండలంలోని ఇప్పపల్లి గ్రామంలో బిసి సంక్షేమ సంఘం జిల్లాధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఆయన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలకు వివిధ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వెలిచాల సత్యనారాయణ, వర్ధినెని లింగ రావు, మైశా శ్రీధర్, ప్రదీప్, లక్ష్మి రాజం, జవ్వాజి రవీందర్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**స్వామి వారి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు..**

**ఆలయం లో యజ్ఞం ను ప్రారంభించిన అర్చకులు**



మెట్ పల్లి ప్రతినిధి ( ఇబ్రహీంపట్నం) మార్చి 23 (ప్రజా జ్యోతి) : జగిత్యాలజిల్లాఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతిపురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఆలయంలో యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహమూర్తిచార్యులు స్వామివారి మూలవిరాటు,ఉత్సవమూ ర్తులకు పంచామృతాలతో అభిషేకాలునిర్వహించారు., ఆలయంలోని యజ్ఞ మండపంలో స్వామి వారిని అవహనం చేసి శాంతి యజ్ఞం ప్రారంభించారు.అనంతరం స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅలయ అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్చార్యులు,మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు, సాముజినవిన్చార్యులు ,మంత్రరాజంశ్రీహరిచార్యులు,అలయకమిటీచైర్మన్అరెనరేంధర్,కుమ్మరిపెళ్ళి మల్లేష్, దోనికెన మహేందర్,కనపర్తి సురేష్ ,కట్కంనారాయణ,తులి, శ్రీధర్ ,రాధరపు ప్రవీణ్ ,బస మల్లేష్,బర్మ రాజు,గుడ్ల అశోక్, భూక్యా బాపులాల్, శంకర్, జితేందర్ , గంగారాం, చిన్న రాజం, రెడ్డి, లాస్మన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్**

కరీంనగర్, మార్చి 23, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2014లో తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ చాలా గడ్డు కాలము ఎదుర్కొన్నదిని, అప్పుడు జెండా పట్టేవాడు, మోసేవాడు ఓన్లీ కార్యకర్తలే ఉన్నారన్నారు. నాయకులందరూ టీఆర్ఎస్ కు వెళ్లిపోయారని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలలో ఎన్నో నిర్బంధాలు ఎన్నో అక్రమ అరెస్టులు, ఎన్నో అక్రమ కేసులు నమోదయ్యాయని, అధికార పార్టీ దౌర్జన్యాలు,




బెదిరింపులకు గురిచేసిన భయపడకుండా ఎత్తిన జెండా దించకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ అధికారంలో రావడం కోసం ఎన్నో త్యాగాలు చేశారన్నారు. కార్యకర్తలు పార్టీ కష్ట కాలంలో పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ధర్నాలు, రాస్తా రోకోలు నడిపించారన్నారు. కార్యకర్తల కష్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, బీసీ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మర్చిపోకుండా సముచిత స్థానం ఇవ్వాలని కోరారు. వారి వారి కష్టానికి అర్హతలను బట్టీ తగిన నామినేటెడ్ పోస్టులను కరుడ గట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను భర్తీ చేయాలని అన్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన వారు సీనియర్ నాయకులు మాజీ నాయకులు అని రాసుకుంటున్నారని, భు- కబ్జా దారులను, దొంగలను పార్టీలో చేర్చుకోవద్దని సూచించారు. ఫిరాయింపుదారులకు ఎలాంటి నామినేటెడ్ పోస్టులు కానీ పార్టీ పదవులు ఇవ్వవద్దని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అమీర్, ఇమ్రాన్, రోడ్ల సతీష్, వసీం, పోరండ్ల రమేష్, దన్నా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితికి స్వర్గం రవి రాజీనామా



హుజురాబాద్, ప్రజా జ్యోతి : హుజురాబాద్ నియోజకవర్గం ఉప్పల్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గం రవి శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు తన రాజీనామా లేఖను పంపించారు. హుజూరాబాద్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ను వీడి భారత రాష్ట్ర సమితిలో చేరిన స్వర్గం రవి ఎలాంటి పదవిని ఆశించకుండా ఆ పార్టీలో కొనసాగినారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పని చేసిన స్వర్గం రవి టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు. సేవా దృక్పథం కలిగిన స్వర్గం రవి నియోజకవర్గంలో కష్టకాలంలో ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. రాజకీయాలలో ఏది ఆశించకుండా నిస్వార్థంగా పని చేసే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు లు అత్యంత సన్నిహితుడుగా ఉండి గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకుల నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు సంబంధాలు కలిగిన స్వర్గం రవిని కాంగ్రెస్ పార్టీలో చేరాలని అందరూ కోరుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ్యునిగా పోటీ చేసే అవకాశం వచ్చిన రెండు సార్లు సున్నితంగా తిరస్కరించారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి స్థానం లేదని కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసినట్లు తెలుస్తుంది. అతి త్వరలోనే నియోజకవర్గంలోని తన అనుచరులను ముఖ్య నాయకులతో సమాలోచన చేసి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.



## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన

మెట్ పల్లి ప్రతినిధి ( ఇబ్రహీంపట్నం) మార్చ్ 23 ( ప్రజా జ్యోతి) : జగిత్యాలజిల్లాఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతపై, రక్తహీనత, పోషకాహారంపై గర్భిణీలు మరియు బాలింతలకు సూపర్ వైజర్ ప్రతిభ అవగాహన కలిపిస్తూ అధిక పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భవాని, అంగన్వాడి ఉపాధ్యాయులు సుమలత, స్వరూప రాణి, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# పిడమర్తి కి కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ టికెట్ కేటాయించాలి

**మాదిగ జే ఏ సి జిల్లా అధ్యక్షులు సంపత్**

గోదావరిఖని, మార్చి 23 (ప్రజా జ్యోతి): ఉద్యమ నాయకులు డా.పిడమర్తి రవికి హైదరాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మాదిగ జే ఏ సి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ డిమాండ్ చేశారు.శనివారం గోదావరిఖని లో మాదిగ జేఏసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తెలంగాణలో మాదిగలను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఎస్సి లో మాదిగలు 80 లక్షలు ఉండగా మాలలు 15 లక్షలు మాత్రమే ఉన్ననప్పటికీ మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.టి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాదిగలకు న్యాయం జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తే కనీసం పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు తగిన స్థానం కలిపించకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం లో ముఖ్యపాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమనాయకుడు డా.పిడమర్తి రవి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని, మాదిగలకు జనాభా ప్రాతిపదికన రెండు పార్లమెంట్ టికెట్స్ కేటాయించి మాదిగల కు తగిన ప్రాధ్యాన్యత కల్పించి పెద్దపల్లి పార్లమెంట్ విషయంలో కాంగ్రెస్ పునరాలోచించి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహిస్తామని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తామని,లేని పక్షంలో కాంగ్రెస్ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని సంపత్ హెచ్చరించారు.మాదిగ జే ఏ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వసంపల్లి ఆనంద్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మామిడిపల్లి శ్రీనివాస్,సుందిళ్ళ సంతోష్,చిలుముల సంతోష్, నర్సింగ్, ధర్మయ్య, రాజయ్య, కుమార్, మహేందర్, రాంబాబు పాల్గొన్నారు.

## టీజీ 21ఏ 007 అనే కొత్త సీరియల్ నెంబర్ ను 1.21 లక్షలతో చేజిక్కించుకున్న కోట దుర్గారాజ్



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 23 ( ప్రజా జ్యోతి) : కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయలు ఉండగా హుజరాబాద్, కోరుట్ల, రామగుండం యూనిట్ కార్యాలయాలు సేవలందిస్తున్నాయి. అన్ని ఆర్టిఏ కార్యాలయాల్లో టీజీ తో పాటు త్రిబుల్ జీరో వన్ కొత్త సిరీస్ ప్రారంభం కావడంతో ఫాన్సీ నెంబర్లకు వాహనదారులు ఆసక్తి చూపారు. ఆన్లైన్లో బిడ్డింగ్ వేశారు. జగిత్యాల ఆర్టిఏ కార్యాలయ పరిధిలోనీ కోరుట్ల లో టీజీ 21 ఏ 0007 ఏకంగా రూపాయలు 1,21,000 తో మెట్ పల్లి అనుబంధ గ్రామం రేగుంట గ్రామానికి చెందిన కోట దుర్గరాజు దక్కించుకున్నారు. శనివారం కోరుట్ల ఆర్టిఏ యూనిట్ ఆఫీస్ ఎంవిఐ యూనిట్ ఆఫీస్ మునిగల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కోట దుర్గ రాజ్ ను సన్మానించడం జరిగింది.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ

కథలాపూర్, మార్చి 23(ప్రజాజ్యోతి): తాండ్రియాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు, అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్, అంగన్వాడీ టీచర్లు



వనిత, వరలక్ష్మి, రమ, గర్భణిలు స్త్రీలు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దేవాదాయశాఖ కమిషనర్ కు రాజన్న లడ్డు ప్రసాదం అందజేత

వేములవాడ, మార్చి 23, (ప్రజాజ్యోతి): నూతనంగా దేవాదాయ శాఖ కమిషనర్ గా పదవిబాధ్యతలను స్వీకరించిన యం హన్మంతరావును శనివారం రాజన్న ఆలయ ఈవో ఈఓ డి కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కమిషనర్ యం హన్మంతరావుకు రాజన్న లడ్డు ప్రసాదం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట వేద పండితులు ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, సిసి ఎడ్ల శివ సాయి ఉన్నారు.

## బార్ అసోసియేషన్ క్యాషియర్ గా రాజేష్ శెట్టి ఏకగ్రీవంగా ఎన్నిక



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 23 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో బార్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మెట్ పల్లి బార్ అసోసియేషన్ క్యాషియర్ గా రాజేష్ శెట్టి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ శెట్టి మాట్లాడుతూ క్యాషియర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముందస్తు విజయ సాయి స్కూల్లో హోలీ సంబరాల వేడుక..



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 23 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని విజయసాయి స్కూల్లో శనివారం ముందస్తుగా విద్యార్థిని ,విద్యార్థులు ఉపాధ్యాయులు హోలీ సంబరాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో విజయ్ సాయి స్కూల్ కరస్పాండెంట్ ప్రదీప్ గౌడ్ తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీలు

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, మార్చి 23 (ప్రజా జ్యోతి) ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.రామగుండం కార్పోరేషన్ 11వ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో కార్పొరేటర్ పెద్దల్లి తేజస్విని,యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ పెద్దల్లి ప్రకాష్ తమ సొంత ఖర్చులతో నిర్మించారు. శనివారం పోచమ్మ గుడి లో ప్రాణ ప్రతిష్ట మహోత్సవం విర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం హోమం చేశారు. డివిజన్ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, పోచమ్మ గుడి కట్టించడం చాలా అభినందనీయమన్నారు. భవిష్యత్తులో డివిజన్ అభివృద్ధికి తాము అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు .అనంతరం బోనాలతో ఊరేగించారు.

# ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ అధికారులపై ఈసీకి ఫిర్యాదు

కరీంనగర్, మార్చి 23, (ప్రజాజ్యోతి): సనత్ నగర్ ప్రభుత్వ ఐటిఐని ఎన్నికల నియమావళి కి విరుద్ధంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత షిఫ్ట్ చేయడంపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ సనత్ నగర్ లోని ప్రభుత్వ ఐటిఐని ఎన్నికల నియమావళి విరుద్ధంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఈనెల 17, 18, 19 తేదీలలో సనత్ నగర్ ప్రభుత్వ ఐటిఐని మల్లేపల్లి క్యాంపస్ కు తరలించడం =పై ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ గారికి కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు సాంకేతిక విద్యను దూరం చేసే విధంగా గత 42 సంవత్సరాలుగా విజయవంతంగా నడుస్తున్న సనత్ నగర్ ప్రభుత్వ ఐటిఐని తరలించి కోట్లాది రూపాయల విలువచేసే స్థలాన్ని అన్యాక్రాంతం చేసే



ప్రయత్నం చేస్తున్నారని, దీనిపైన హైకోర్టు ఆశ్రయించనున్నట్లు ప్రసూన తెలిపారు. కావాలని ఉద్దేశపూర్వకంగా ఇట్టి స్థలాన్ని ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ముందు రోజే ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అధికారులు మెమో జారీ చేసి తరలించే ప్రయత్నం చేశారని, గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న నిర్ణయాన్ని ఎన్నికల ముందు రోజే మెమో ద్వారా ప్రభుత్వ ఐటిఐ నీ షిఫ్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో సనత్ నగర్ ప్రభుత్వ ఐటిఐ కు సంబంధించి రెండు భవనాలు కేటాయించగా, అందులోని ఒక భవనాన్ని కూల్చి ప్రస్తుతం అపార్ట్మెంట్లు నిర్మించారని, ఇట్టి స్థలాన్ని కూడా అన్యాక్రాంత చేయాలని చూస్తున్నారని, దీనిపైన తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు తెలియజేశారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ సనత్ నగర్ ప్రభుత్వ ఐటిఐ ని మల్లేపల్లికి మార్చడంతో చుట్టుపక్కల ఉన్న నిరుపేద విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరం అవుతారని, దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఇట్టి ప్రభుత్వ ఐటిఐపై అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అజయ్, టీఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాక కార్యదర్శి చౌట గణేష్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొత్త వినయ్, గౌడ్, మహేష్, మల్లేష్, విజయ్, రాజు,వాజిద్,వీరేందర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## యువత సోషల్ మీడియా కి, మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్**




కరీంనగర్, మార్చి 23, (ప్రజాజ్యోతి): కరీంనగర్ బ్యాంకు కాలనీలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని ఒక్సీ డిడియుజికేవై స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పొందుతూన్న యువత కు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని, స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా ద్వారా యువత ఏ విధమైనా ఇబ్బందులు ఎదురుకుంటూన్నారో అవగాహన కలిపించారు. వాట్సాప్, ఇంస్ట్రాగ్రామ్, స్నాప్ చాట్, యూట్యూబ్, రీల్స్ కి ఎక్కువగా అలవాటు పడి సమయం అంత వృధా చేసుకుంటున్నారు అని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికతలో అనేక మార్పులు వస్తున్నాయని, అవి అన్ని కూడా యువత కు సరైన అవగాహన లేక మోసపోతున్నారు అని అన్నారు. 16 నుండి 21 సంవత్సరాల యువత ఎక్కువగా వివిధ అంశాల గురించి ఇంటర్నెట్ లో వెతుకుతారని, అలాంటి సందర్భంలో వివిధ జాబ్, డిస్కౌంట్ కు సంబందించిన వాటికి ఆకర్షతులు అయి చెడు మార్గంలో వెళ్తున్నారు అని అన్నారు. ఆలా కాకుండా మంచి పుస్తకాలు చదువుతు, స్కిల్స్ డెవలప్ చేసుకొని మంచి మార్గంలో వెళ్ళాలి అని అన్నారు. సినిమాలు, స్నేహితుల ప్రభావంతో మత్తు పదార్థాలకు బానిస అయి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ మమత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ సాయికిరణ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది జ్యోతి, రాములు, అనూష, హరిప్రసాద్ శ్రీనివాస్, యువత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సురభి నవీన్ జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, మార్చి 23(ప్రజాజ్యోతి): బిజెపి రాష్ట్ర నాయకులు సురభి నవీన్ కుమార్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం కోరుట్ల బిజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలాల సాయి చందు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నవీన్, సాయి, వెంకటేష్, ఎండి అమ్ము, వినోద్, సాయి, రమణ, సాయి, మహేష్, కృష్ణ, వంశీ తదితరులు బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల, మార్చి 23, (ప్రజాజ్యోతి): సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారని, సైబర్ నేరగాళ్ల రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఆసరా చేసుకుని అమాయక ప్రజలను అధిక వడ్డీ ఆశా చూపి పెట్టిన పెట్టుబడి కంటే అధిక డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారని, జిల్లా ప్రజలు ఇలాంటి అన్లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లా ప్రజలు ఎవరైనా సైబర్ మోసాలకు గురి అయితే వెంటెనే హెల్ప్ లైన్ నంబర్ 1930 ,డయల్ 100 కి కాల్ చేసి తెలియజేయగలరని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఈ వారం రోజుల వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలను ఎస్పీ వెల్లడించారు. సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బాధితుడికి గుర్తు తెలియని నెంబర్ నుండి కాల్ వచ్చింది క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతాం అని చెప్పగా బాధితుడు ఓటిపి షేర్ చేసుకోవడం జరిగింది దాంతో బాధితుడు 1,70,000 రూపాయలు నష్టపోయారన్నారు. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పార్ట్ టైం జాబ్ కొరకు సెర్చ్ చేయగా ఒక వాట్సాప్ నెంబర్ నుంచి మెసేజ్ వచ్చింది తర్వాత వారిని టెలిగ్రామ్ లో యాడ్ చేసి మింత్రా యాప్ లో ప్రొడక్ట్స్ లింక్స్ పంపి కార్ట్ చేయడం ద్వారా స్క్రీన్ షాట్ షేర్ చేస్తే మనీ వస్తాయని చెప్పగా చేశారు.తర్వాత టాస్క్ పేరుతో ఇన్వెస్ట్మెంట్ చేయమనగా 41,000 రూపాయలు ఇన్వెస్ట్ చేస్తారు తర్వాత ఈ డబ్బులు తీసుకోవడానికి ఇంకా ఇన్వెస్ట్ చేయమనగా అది ఫ్రాడ్ అని తెలుసుకున్నారు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియాలో నటరాజ్ పెన్సిల్ ప్యాకింగ్ పార్ట్ టైం జాబ్ పేరుతో యాడ్ చూసి బాధితులు వాళ్లకి కాంటాక్ట్ కావడం జరిగిందని, పెన్సిల్ ప్యాకింగ్ చేసి ఇస్తే మీకు డబ్బులు ఇస్తామని చెప్పగా వాళ్ళను నమ్మి ఐడి కార్డ్ మెటీరియల్ ఖర్చుల కోసం అని అమౌంట్ సెండ్ చేయమంటారు తర్వాత అవి మీకే రిటర్న్ వస్తాయి అని చెప్పగా నమ్మి బాధితులు 15000 రూపాయలు నష్టపోయారన్నారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేపిస్తాము, వారం రోజులలో వ్యవధిలో రెట్టింపు అవుతాయని ట్రేడింగ్ యాప్ లో ఇన్వెస్ట్మెంట్ అని చెప్పగా 2,77,000 రూపాయలను అందులో ఇన్వెస్ట్ చేసి మోసపోయారన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా క్రింది జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఓటిపి మోసాలు,ఈ మెయిల్స్ ద్వారా వచ్చే ఉద్యోగ ప్రకటన పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సంస్థల నకిలీ ఈమెయిల్ ఐడి లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్లైన్ షాపింగ్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని, రుణ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. డెబిట్/ క్రెడిట్ కార్డ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లాటరీ మెయిల్స్/ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మొబైల్స్ ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తప్పు చేయిస్తారని, అకౌంట్ లోని డబ్బులు దోచేస్తారని తెలిపారు. పెట్టుబడులు పెడతామంటూ ఫేస్బుక్ ద్వారా ఆకర్షిస్తారని, ప్రేమ చిత్రాలను సోషల్ మీడియాలో పెడతామంటూ బ్లాక్మెయిల్ చేస్తారన్నారు. అనధికార లింకులను నొక్కితే మీ ఫోన్ హ్యాకర్ కంట్రోల్ కు వెళుతుందన్నారు. ఈ ఫైలింగ్, ఇన్కమ్ టాక్స్ రిఫండ్ పేరిట మోసాలు చేస్తారని, విదేశాల నుంచి మాట్లాడుతున్నట్లు సృష్టించి వాట్సప్ వేదికగా సైబర్ మోసాలు చేస్తారన్నారు.లక్కీ డ్రాలో ఎంపికైనట్లు ఎర వేసి మోసాలకు పాల్పడుతారని అన్నారు

## జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయంలో కుంభాభిషేక మహోత్సవం

**అయ్యప్ప స్వామి యాగశాల ప్రవేశం**

**బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో పూజలు**



జమ్మికుంట, మార్చి23( ప్రజా జ్యోతి ): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి యాగశాల ప్రవేశం నిర్వహించారు.. ఉదయం పూజ కార్యక్రమాలతో ప్రారంభం కాగా అంకురార్పణ గణపతి పూజ వేద స్వస్తి గురు వందనం వాస్తు పూజ నిర్వహించారు.. వేద పండితులు అగ్ని మధనం చేసి హోమగుండం జవలింప చేశారు.. మండప పూజాదులు నిర్వహించారు.. ఈ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో రిత్వికులు వేద పాఠనాలు సాగించారు.. స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు దంపతులు స్వామివారి కి సారె తో స్వాగతం పలికారు.. శాస్త్ర యుక్తంగా కార్యక్రమాలన్నీ వైభవంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్, రాజేంద్రప్రసాద్, జగదీశ్వర్, మామిడాల మనోహర్, వోల్లల దామోదర్, గర్రపల్లి శివ, రావుల శీను, టీవీఎస్ మురళి, వీర రాజు, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు..



# మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకులను పరిశీలించిన కమిషనర్



సుల్తానాబాద్ మార్చ్ 23( ప్రజా జ్యోతి) జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు వేసవి కాలంలో మంచినీటి సమస్యలు ఏర్పడకుండా మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ సకాలంలో త్రాగునీరు అందించే దిశగా ఎప్పటికప్పుడు ట్యాంకుల పరిశీలన చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలో ని బాలికల ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల మరియు ఆర్ అండ్ బి లో గల మంచినీటి ట్యాంకులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్యాంకులు ఎంత నీటి సామర్థ్యం కలిగి ఉన్నాయని ఒక్కో ట్యాంకు ద్వారా ఎన్ని కాలనీలకు నీరు సరఫరా జరుగుతుందని ట్యాంకు లో ఎంత సామర్థ్యం వరకు నీరు నిల్వ ఉంటుందని అడిగి తెలుసుకున్నారు ఎప్పటికప్పుడు ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన త్రాగునీరును అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు నిత్యం మంచినీరును ప్రజలకు అందించుచున్నామన్నారు ఎక్కడ లీకేజీలు లేకుండా చర్యలు చేపడుతున్నామని వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు అనంతరం గట్టెపల్లి మానేరువాగు అశోక్ నగర్ ఓ హెచ్ ఎస్ ఆర్ బావిని సందర్శించి మంచినీటి సరఫరాను పరిశీలించారు ఇట్టి కార్యక్రమం లో పి హెచ్ ఓ ఎస్సీ(వరంగల్ )శ్రీనివాస్ రావు ఈ ఈ పిహెచ్ (కరీంనగర్ )సంపత్ రావు మిషన్ భగీరథ ఏ ఈ సంపత్ మున్సిపల్ ఏ ఈ సతీష్ పలువురు పాల్గొన్నారు అలాగే కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ భాస్కరాచారి తో కలసి వార్డ్ ఆఫీసర్లకు నిర్వహించినసమీక్ష సమావేశంలో తమకు కేటాయించిన వార్డులలో ఎలాంటి మంచినీటి సమస్యలు ఉన్న రోజువారీగా పరిశీలించి తెలుపాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు పాల్గొన్నారు

## క్షయవ్యాధి పట్ల అవగాహన పెంచాలి



కొడిమ్యాల,మార్చి23,(ప్రజాజ్యోతి):క్షయవ్యాధి లక్షణాలపై అందరికి అవగాహన కల్పించి నివారణకు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డా.శ్రీనివాస్ అన్నారు.శనివారం ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు.రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం,బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటె వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని పరమేశ్వరి, సిహెచ్ఓ రాజశేఖర్,ఎస్టిఎస్ శ్రీనివాస్,ఏఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫాస్ట్ ఫుడ్, పానీపూరి సెంటర్లపై మున్సిపల్ అధికారుల దాడులు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 23 ( ప్రజా జ్యోతి) :మెట్ పల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, ఆదేశాలతో శనివారం ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్, పానీ పూరి సెంటర్, ఫలుదా సెంటర్ లపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ స్వాధీనం చేసుకొని 4000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 120 మైక్రాన్ తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడి నట్లయితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో పరిశుభ్రంగా ఉంచాలని, నిల్వ ఉన్న మాంసాన్ని వాడితే కఠిన చర్యలు తప్ప వన్నారు. ప్లాస్టిక్ వాడినచో ఐదు వేల జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పున్నం నాయక్, నిజాం, నరేష్, శేఖర్ పాల్వనలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎంపీపీ జనగామ శరత్ రావు



ముస్తాబాద్ మార్చి 23(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ నాంపల్లి పోచయ్య తల్లి గత ఐదు రోజుల క్రితం మరణించడం జరిగింది. ఎంపీపీ జనగామ శరత్ రావు వారిని కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు,మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**ఎర్రవెల్లి ముత్యారావు సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి**



మంథని, మార్చి 23 (ప్రజా జ్యోతి) : మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎనికైన మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ వైస్ చర్మన్ శ్రీపతి బానయ్య లకు పుష్పగుచం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులకు సబ్బులు, నూనె, చెప్పులు, బట్టలు రావటం లేదని, నాలుగు నెలలుగా ఏరియర్స్ రావటం లేదని, కార్మికులకు పని ముట్లు ఇవ్వటం లేదని, ఇటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1వ తేదీ నుండి కార్మికులకు ఒక పూట పని పెట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, యూనియన్ నాయకుడు వడ్ల కొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, సింగరపు గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు. తెలిపిన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం



గంభీరావుపేట మార్చి 23 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని పెద్దపల్లి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాలను మాలలకు కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి సోనియా గాంధీ కి రాహుల్ గాంధీ కి ప్రియాంక గాంధీ కి కృతజ్ఞతలు తెలుపిన మాల మానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. దళిత గిరిజన బలహీన వర్గాల వారికి 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారి నీ అభివృద్ధి చేయాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్ సి రిజర్వ్డ్ స్థానా లు ఉంటే టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఏది కూడా రెండు పార్లమెంట్ సీట్లను మాలలకు కేటాయించలేదని ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే రెండు పార్లమెంటు సీట్లు పెద్దపల్లి నాగర్ కర్నూల్ కేటాయించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీ సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఎంపీ సీట్లు అడగటం సూచనయం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు జంగా రాకేష్ తలారి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాలా లో చెత్త వేస్తే జరిమానా విధిస్తాం

**రామగుండం కార్పోరేషన్ కమిషనర్ శ్రీకాంత్**

గోదావరిఖని, మార్చి 23 (ప్రజా జ్యోతి) : నాలా లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ హెచ్చరించారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 23 వ డివిజన్ మేడిపల్లి సెంటర్ లో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నాలా లో చెత్త వేస్తే నీటి ప్రవాహం నిలిచి పోవడంతో పాటు దుర్వాసన వ్యాపిస్తుందని అన్నారు.రోడ్లు , బహిరంగ ప్రదేశాలలోనూ చెత్త వేయకుండా ఇంటి ముందుకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు. ఇంటివద్దనే తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి అందించాలని విజ్ఞప్తి చేశారు. నగరం పరిశుభ్రంగా ఉంటే స్వచ్ఛ సర్వేక్షన్ లో రామగుండకు ఉత్తమ ర్యాంకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాం సుందర్ , సూపర్ వైజర్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , కమ్యూనిటి ఆర్గనైజర్ స్వరూప , ఆర్ పి లు పాల్గొన్నారు.




## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను పరామర్శించిన్న కేకే మహేందర్ రెడ్డి




ముస్తాబాద్ మార్చి 23(ప్రజాజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో జై హనుమాన్ ఆటో ట్రాలీ యూనియన్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి,ముస్తాబాద్ పట్టణంలో ఇటీవల కురిసిన వడగళ్ల వానకు చెట్టు మరియు విద్యుత్ స్తంభం విరిగి కరెంట్ షాక్ తో మృతిచెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండలంలోని సేవాలాల్ తండా,గన్నెవానిపల్లె గ్రామంలో ఇటీవల కురిసిన వడగళ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించి ప్రభుత్వం తరపున నష్టపరిహారాన్ని అందిస్తాము అని హామీ ఇచ్చారు.రోడ్డు వెంట పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులను చూసి ఆగి వారితో కాసేపు మాట్లాడి యోగక్షేమాలు ఆరాతీసి వారి సమస్యలను విని తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, జడ్పిటిసి గుండం నరసయ్య, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ప్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి,ఎస్సీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,శీల ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్,తాళ్ళ విజయ్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచందర్,కొండాపూర్ మద్దికుంట మోహినికుంట చీకోడు సేవ లాల్ తండా గన్నే వాని పల్లె పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు గాంత రాజు, దొనుకుల కొండయ్య,వంగ లక్షిపతి,కొప్పు రమేష్,మున్యా నాయక్,మల్లేష్,అనమేని రాజు, సీనియర్ నాయకులు ముద్దం రాజి రెడ్డి,దీటి నర్సింలు,ఉచ్చిడి బాల్ రెడ్డి,మాదాసు అనిల్,మండల ఉపాధ్యక్షులు కొమురయ్య,దశరథం,చిట్నేని అంజన్ రావు,కలకొండ కిషన్ రావు,చారి నల్ల,తోట ధర్మేందర్,ఏల్సాని దేవయ్య,శీల భాను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జిని కలిసిన చిప్పలపల్లి గ్రామ రైతులు

ముస్తాబాద్ మార్చి 23(ప్రజాజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో పంట పొలాలకు నీటి కరువు ఉందని గ్రామంలోని పంట పొలాలు దాదాపు 70% ఎండిపోయాయని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి తెలిపారు. 9వ ప్యాకేజీలో ఎడమ కాలువ నిర్మాణం చిప్పలపల్లి గ్రామం మీదుగా నిర్మించి పంట పొలాలకు సాగునీరు అందించాలని కేకే మహేందర్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ కేంద్ర ప్రభుత్వ నిధులు మాజీ సర్పంచులకే కేటాయించాలి

**అప్పుల పాలైన సర్పంచులకు ఇంకా రాని బిల్లులు**


**కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**మాజీ సర్పంచ్ కోడిగూటి శారదా -ప్రవీణ్**



జమ్మికుంట, మార్చి23( ప్రజా [illegible] రాష్ట్రంలోని మాజీ సర్పంచులు గ్రా[illegible] లక్షల రూపాయలు అప్పుచేసి అభివ[illegible] వాటి బిల్లులు రాక ఎదురుచూస్తున్నార[illegible] ప్రభుత్వం బిల్లులు త్వరగా మంజూ[illegible] హుజురాబాద్ మండలం శాలపల్లి–[illegible] సర్పంచ్ కోడిగూటి శారద– ప్రవీణ్ [illegible] సందర్భంగా వారు మాట్లాడుతూ హు[illegible]ర్గంలో పలు గ్రామపంచాయతీలకు ఈజీఎస్ కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా 10 లక్షల నుండి 20 లక్షల రూపాయల వరకు నిధులు గ్రామాల అభివృద్ధి కొరకు కేటాయిస్తున్నారని వాటిని కూడా మాజీ సర్పంచులకు కేటాయించి అభివృద్ధి పనులకు చేపించాలని కోరారు..ఐదు సంవత్సరాలుగా ప్రతి గ్రామపంచాయతీ ఎంతో అభివృద్ధి చేసి 10 లక్షల నుంచి కోటి రూపాయల దాకా మాజీ సర్పంచ్ లు బిల్లులు రాక ఉన్నారని అన్నారు..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా మాజీ సర్పంచులు, స్టేట్ ప్రెసిడెంట్ లు ఎన్నో సార్లు వినతి పత్రాలు అందజేశారని అన్నారు...ఇప్పటికైనా ఈజీఎస్ కేంద్ర ప్రభుత్వ నిధులు మాజీ సర్పంచులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.

## మందల ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ పాలిక్లినిక్ వైద్య సేవలు



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 23: జిల్లాకేంద్రంలో అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పెద్దపల్లి అధ్యక్షులు డాక్టర్ రమాకాంత్ అన్నారు. పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద గల విజయ మందల ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ పాలిక్లినిక్ వైద్య సేవలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ, హైద్రాబాదు, కరింనగర్ వంటి పెద్దపెద్ద నగరాల్లో లభ్యమయ్యే వైద్యం, అతితక్కువ ధరల్లో ప్రజలకు అందించడం గొప్ప విషయమన్నారు. పాలిక్లినిక్ వైద్యం అవసరమయ్యే రోగులు విజయ మందల ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అంతకు ముందు విజయ మందల హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్, డాక్టర్ మందల శ్రీదేవిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ ప్రారంభోత్సవంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, సీనియర్ వైద్యులు టి.వెంకటేశ్వరరావు, వైద్యులు స్వరూపకిరణ్, రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అనూష, మందల వాసుదేవరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలో బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగా లక్ష్మి...**






కోనరావుపేట మార్చి 23 (ప్రజాజ్యోతి): పోషణ పక్ష వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం–2 లో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లల తల్లులందరికీ పోషక విలువలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించరు. గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి సూపర్వైజర్ గంగ లక్ష్మి వివరించారు. ఈ సందర్భంగా గంగా లక్ష్మి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వా డీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం, రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు బొమ్మలు వేయించడం, మాట్లాడించడం జరుగుతుందన్నారు, ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలోఉన్న అంగన్వాడీ కేంద్రాలలో, సెక్టర్ లెవెల్, ప్రాజెక్టు లెవెల్ లో అంగన్వాడీ పోషణ పక్వా డ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లెవెల్ లో బాలింతలకు, చిన్నారులకు హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు. రక్తహీనత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలను అందిస్తామని, రాగులు, జొన్నలు, పెస ర్లు, సజ్జలు, బబ్బర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వా టిని ఆహారంగా అందిస్తామని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారు లకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, నిర్వహించారు.అంగన్వాడి టీచర్ దప్పుల జ్యోతి పోషక విలువలను గూర్చి తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు,జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లికి తిండి పెట్టని కొడుకులు

**కన్నతల్లికి తిండి పెట్టని కొడుకులు**

**మూడు నెలలుగా కమ్యూనిటీ హాలులోనే నివాసం**





సుల్తానాబాద్ మార్చ్ 23( ప్రజా జ్యోతి) నవ మాసాలు కని పెంచిన కన్నతల్లికే అన్నం పెట్టక చివరికి తమ సంఘానికి చెందిన కమ్యూనిటీ హాలులో గత రెండు నెలలుగా నివాసం ఉంటూ చివరికి మూత్రం కూడా బంద్ అయి తీవ్ర అనారోగ్యానికి గురైన సంఘటన చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన మండల నర్సవ్వకు ముగ్గురు కుమారులు కొమురయ్య లచ్చయ్య చంద్రయ్యలు గ్రామంలోనే నివాసం ఉంటున్నారు కన్నతల్లి మండల నర్సవ్వకు అన్నం పెట్టకపోవడంతో చివరికి చేసేది ఏమి లేక గ్రామంలోని వాల్మీకి బోయ సంఘ భవనంలో నివాసం ఉంటూ గడుపుతూ ఉంది శనివారం మండల నరసవ్వ తీవ్ర అనారోగ్యానికి గురై మూత్రం కూడా రాని పరిస్థితిలో గ్రామానికి చెందిన వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు కుడుదల సదానందం మరో 20 మంది సంఘ సభ్యులు కలిసి పాత్రికేయులు నారాయణపూర్ గ్రామానికి వెళ్లి వాల్మీకి బోయ సంఘ భవనంలో అనారోగ్యంతో బిక్కుబిక్కుమంటున్న నర్సవ్వను చూసి అందరూ ఆవేదన వ్యక్తం చేశారు కన్న తల్లికి అన్నం పెట్టని కొడుకులు ఇద్దరు కొమురయ్య లచ్చయ్య లకు ఆస్తితో పాటు డబ్బులు కూడా పంచి ఇచ్చినట్టు సంఘ సభ్యులు తెలిపారు మరో కొడుకు చంద్రయ్య తనకు డబ్బులు ఇవ్వలేదని తల్లితోని సంబంధం లేదని సంఘ సభ్యుల సమక్షంలో కాగితం మీద సంతకం చేసినట్లు సంఘ సభ్యులు తెలిపారు సంఘటన వెలుగులోకి రాగానే విలేకరులను చూసిన వెంటనే కొడుకు మండల కొమురయ్య తన తల్లిని ఆటో ద్వారా ఇంటికి తీసుకు వెళ్లడం కోసం మెరుపు ఇలాంటి సంఘటనలు మరి ఏ తల్లికి రాకుండా ఉండాలని నారాయణపూర్ గ్రామానికి చెందిన వాల్మీకి బోయ సంఘం సభ్యులు పేర్కొన్నారు



## శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో బీఆర్ఎస్ నేత ‘చెల్మెడ’

వేములవాడ, మార్చి 23, (ప్రజాజ్యోతి): చందుర్తి మండలం బండపల్లిలో శనివారం పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దీనికి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ప్యాక్స్ చైర్మన్ కిషన్ రావు, ఎంపిటిసి రమేష్ రావు, మాజీ సర్పంచ్ కరుణాకర్, బండపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఈవో వెంకటేష్ సస్పెన్షన్



మల్యాల, మార్చి 23 (ప్రజాజ్యోతి) : కొండగట్టు ఆలయ ఈవో టీ. వెంకటేష్ను సస్పెండ్ చేస్తూ ఎండోమెంట్ కమిషనర్ ఎం.హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.అంజన్న ఆలయానికి చెందిన టెండర్ల విషయంతో పాటు దుకాణాల లీజు డబ్బులకు సంబంధించి ఆర్థిక పరమైన అవకతవకలు జరిగిన నేపథ్యంలో ఈఓ పర్యవేక్షణ లోపం ఉండటంతో ఆయన సస్పెన్షన్కు గురయ్యారు.ఈ విషయంలో ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ జ్యోతి ఆధ్వర్యంలో ఈ నెల 21న విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు.అయితే సస్పెన్షన్ గురైన ఈవో వెంకటేష్ కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఉండాల్సిందిగా సూచించారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా కరీంనగర్ హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఎమ్ ఎస్ ఎన్ ఫార్మా కంపెనీలో ఉద్యోగాలు సాధించిన మైనార్టీ కళాశాల విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ కుమార్**

జమ్మికుంట, మార్చి23( ప్రజా జ్యోతి): ఎమ్ ఎస్ ఎన్ ల్యాబరేటరీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు కరీంనగర్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల కార్యాలయం నందు ఉద్యోగ నియామకాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించగా హుజురాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ మైనార్టీ కళాశాల 9 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కాంశెట్టి కుమారస్వామి తెలిపారు.. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులని కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.. అనంతరం ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి కాగానే ఎం ఎస్ ఎన్ లేబరేటరీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్యాంపస్ సెలెక్షన్స్ నిర్వహించగా విద్యార్థులు రాజు కుమార్, రామకృష్ణ ప్రసాద్ నాయక్, అక్షయ్ కుమార్, బలరాం, కృష్ణ కౌశిక్, రుత్విక్, రాహుల్, కుమారస్వామి, బన్నీ ఎంపికయ్యారని తెలిపారు.. ఎంపికైన విద్యార్థులకు టెక్నికల్ ట్రైనింగ్ ఇస్తూ మొదటి సంవత్సరం ప్రతినెల 13వేల రూపాయలు, రెండవ సంవత్సరం ప్రతినెల 16 వేల రూపాయలు అందిస్తూ ఉచిత భోజన సౌకర్యం తో పాటు ఉన్నత విద్యను అభ్యసించడానికి కూడా అవకాశం కల్పిస్తారని తెలిపారు.. రెండు సంవత్సరాల తర్వాత జీతాన్ని పెంచుతూ వారిని పేర్మినెంట్ చేస్తారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్ సి సురేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు..

